ప్రజాశక్తి

ఆదివారం 21 డిసెంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

అందినట్లే అంది..

టిడిపి చేజారిన అవకాశం ◆ చర్చనీయాంశమైన మార్కా'పుర' పీఠం

ప్రజాశక్తి-మార్కాపురం

'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న సామెత ఇక్కడి టిడిపి నేతలకు సరిగ్గా వర్తిస్తుంది. టిడిపి అధికారంలో ఉండీ అనుకున్నది సాధించడంలో విఫలమైంది. మార్కా'పుర' పీఠం అందినట్లే అంది చేజారిపోవడం అధికార పార్టీ నేతల అవగాహనా రాహిత్యమా లేక మరేదైనా కారణమా? అనేది చర్చనీయాంశంగా మారింది.



మున్సిపల్ కార్యాలయం

మార్కాపురం మున్సిపల్ కౌన్సిలర్లుగా గత ఎన్నికల్లో అత్యధికంగా గెలుపొందింది వైసిపి తరపున మాత్రమే. వైపిపి తరపున 30 మంది, టిడిపి తరపున ఐదుగురు కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపల్ చైర్మన్ పదవిపై టిడిపి అధినేతలు కన్నేశారు. వైసిపికి చెందిన చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ స్థానంలో టిడిపి తరపున 26వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన వక్కలగడ్డ రమ్యస్వాతిని మున్సిపల్ చైర్మన్‌గా చేయాలనేది టిడిపి ఆలోచన. అందుకు అక్రమ పద్ధతిలో టిడిపి ముందుకు సాగింది. వైసిపికి చెందిన 12 మంది కౌన్సిలర్లను ప్రలోభాలతో టిడిపిలోకి చేర్చుకున్నారు. మరో ఏడుగురు కౌన్సిలర్లు వైసిపిలో ఉంటూ టిడిపికి సహకరిస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమే.

మార్కాపురం మున్సిపల్ చైర్మన్‌గా బాలమురళీక్రిష్ణను తొలగించేందుకు అవిశ్వాసం పెట్టారు. అవిశ్వాసానికి అవసరమైన 24 మంది కౌన్సిలర్లు సంతకాలు చేశారు. జూన్ 11వ తేదీన జరిగిన అవిశ్వాస పరీక్షలో సంతకాలు చేసిన 24 మందిలో 19 మంది కౌన్సిలర్లు మాత్రమే అవిశ్వాసానికి మద్దతుగా నిలిచారు. అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించుకున్నారు. ఆ నివేదిక ఉన్నతాధికారులకు చేరింది. ఆ తరువాత కాలం గడిచిపోతున్నా... మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మాత్రం జరగడం లేదు. అవిశ్వాసం నెగ్గిన తరువాత ఐదు నెలలుగా ఎన్నిక జరగకుండా ఎక్కడా లేదు. టిడిపిలో నేతల మధ్య సఖ్యత ఉందో లేదో తెలియదు కానీ... మొత్తానికి 'పుర' పీఠం అందినట్లే అంది.. దక్కకుండా పోవడంతో కొందరు మనస్తాపానికి గురైనట్లు తెలిసింది. ▶ 2లో

కొత్త పెన్షన్లు వచ్చేనా?

రెండేళ్లుగా ఇస్తే ఒట్టు ◆ పేద వృద్ధులు, వితంతువులకు తప్పని ఎదురుచూపులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచింది. ఇప్పటికీ కొత్త పెన్షన్‌లు ఇవ్వలేదు. కనీసం దరఖాస్తు కూడా తీసుకోవడం లేదు. ఎన్నికలకు ముందు ఆరు నెలలుగా పెన్షన్లు ఇవ్వలేదు. ఎందుకంటే ఎన్నికల కోడ్ రావడంతో కొత్త మంజూరువి నిలిపేశారు. అంటే కొత్త పెన్షన్ ఇచ్చి రెండేళ్లయింది. ఇప్పటికీ ఇవ్వలేదు.

పేదలు వేలాదిమంది పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. అసలు దరఖాస్తులు కూడా స్వీకరించడం లేదు. నేతల ఒత్తిళ్లతో కొన్నిచోట్ల తీసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సచివాలయాల్లో చెబుతున్నారు. ఇంతవరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అనుమతి రాలేదు. దీంతో పేదలు రెండేళ్లుగా ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్నారు.

కలెక్టర్లతో సిఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్షల్లోనూ కొత్త పెన్షన్లపై చర్చ సాగింది. పెన్షన్లు ఇవ్వలేదనే అంశంపైనా ప్రజల్లో అసంతృప్తి ఎంత శాతమనేదీ లెక్క తీశారు. దీంతో అత్యవసరమనిపిస్తే కలెక్టర్ నిర్ణయం తీసుకొని మంజూరు చేయాలని సిఎం చంద్రబాబు సూచించారని సమాచారం. అదీ ఇన్‌ఛార్జి మంత్రి అనుమతి తీసుకుని జిల్లాకు 200 కొత్త పెన్షన్లు ఇవ్వాలని సూచించినట్లు చర్చ సాగుతోంది. దీనిపై అధికారుల్లోనూ ఏం చేయాలనే దానిపై తర్జనభర్జన సాగుతోంది. ఇంత తక్కువ సంఖ్యలో ఎవరికి ఇవ్వాలనేదే అంతుచిక్కని వ్యవహారంగా మారనుంది. అటు ఎమ్మెల్యేలపైనా పెన్షన్ల కోసం పేదల నుంచి ఒత్తిళ్లు



పెరుగుతున్నాయి. ప్రజాదర్బారుల్లోనూ కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు అందుతు న్నాయి. ఇంకా అనుమతి రాలేదని, రాగానే ఇస్తామని చెప్పి వస్తున్నారు. గడిచిన రెండేళ్లలో 60 ఏళ్లు దాటిన వృద్ధులు, భర్తలు చనిపోయిన మహిళలు ఎక్కువ శాతం పెన్షన్ కోసం వేచి ఉన్నారు. అంతకుముందు ఆరు నెలలు, కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిన్నరగా ఎదురుచూస్తూనే ఉన్నారు. కనీసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఇవ్వడం లేదు. ఎందుకుంటే అర్జీలు తీసుకుంటే ఒత్తిడి పెరుగుతుందని ప్రభుత్వం భావించడమే కారణం. వాస్తవానికి పెన్షన్ దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులందరూ స్పష్టమైన అర్హత కలిగి ఉంటారు. వయసు 60 ఏళ్లు దాటడం, భర్త చనిపోయిన మహిళలు ఉంటారు. వీరిని కూడా పెండింగులో పెడితే ఎలా అన్నదీ ఆలోచించడం లేదు. గతంలో ఆరు నెలలకోసారి దరఖాస్తులను స్వీకరించి మంజూరు చేసేవారు. ఇపుడా పరిస్థితి కూడా లేదు. ఏడాదిన్నరగా మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. నెలనెలా ఊళ్లలోకి మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లి వృద్ధులకు పెన్షన్లు ఇస్తున్నారు. అదే గ్రామాల్లో అర్హులైన పేదలు కూడా పెన్షన్‌కు నోచుకోకుండా కనిపిస్తున్నారు. వారి గురించి ఆలోచించాలనే సోయి నేతల్లో కనిపించడంలేదు. ఏదేమైనా పెన్షన్ పొందడం ఇపుడు గగనంగానే కనిపిస్తోంది.

అధికారుల సమిష్టి కృషితోనే..

బాపట్లకు ప్రథమ స్థానంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిషేధిత భూముల జాబితా నుంచి బాపట్ల జిల్లాలోని పట్టా భూములను అత్యధికంగా తొలగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ తెలిపారు. నిషేధిత భూముల జాబితా, చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించడంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అధికారుల సమష్టి కృషితోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, సీఎం నుంచి అందుకున్న ప్రశంసలు రెవెన్యూ అధికారులకే చెందుతాయని కలెక్టర్ చెప్పారు. అందరూ కలిసి పనిచేయడంతోనే భూ సమస్యలు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుం దన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులంతా కలిసి పనిచేయడం సంతోషదా యకమని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలను అధికారులు పరిగణలోకి తీసుకుని బాగా పనిచేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించా లని ఇప్పుటి వరకు జిల్లాలో 1,527 అర్జీలు నమోదయ్యాయన్నారు. సెప్టెంబర్ నెల నుంచి 597 అర్జీలు పరిష్కారమయ్యాయన్నారు. మిగిలిన 930 అర్జీలు పెండింగ్‌లో ఉండగా ఈరోజు 42అర్జీలపై రెవెన్యూ దస్త్రాల పరిశీలన, విచారణ చేపట్టారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించడం,



నిషేధిత భూముల జాబితా జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

హక్కుదారులకు భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ముఖ్యమన్నారు. అలాగే చుక్కల భూమి జాబితాలో నుంచి చుక్కలను తొలగించడం, జాబితా నుంచి పట్టా భూములను తొలగించి హక్కుదారులకు కేటాయించడం ప్రాధాన్యమ న్నారు. రెవెన్యూలో భూ సమస్యలు పరిష్కరించడం చాలా ముఖ్యమన్నారు. వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జీవితంలో విజయానికి సంకేతం అన్నారు. ప్రజలతో చక్కగా మెలగాలన్నారు. భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ దస్త్రాలు, అడంగల్ తదితరమైనవి పక్కాగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్‌వో జి గంగాధర్‌గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ అల్తాఫ్, కలెక్టరేట్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, వెబ్ ల్యాండ్ ఈడీఎం కుమార్‌రాజన్ తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లపై వాణిజ్య పన్నుల శాఖ

అధికారుల దాడులు

జీఎస్‌టీ చెల్లింపులపై ఆరా..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు పట్టణంలోని ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లపై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు శనివారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. సిటీవోలు, డీసీటీవోల ఆధ్వర్యంలో సుమారు పది బృందాలు పట్టణంలోని అన్ని ప్రముఖ హోటళ్లపై దాడులు చేశారు. జీఎస్‌టీ సక్రమంగా చెల్లిస్తున్నారా? లేదా? అనే అంశంపై ఆరా తీశారు. కంప్యూటర్లను తనిఖీ చేశారు. హోటళ్ల రికార్డులు, జీఎస్‌టీ వసూళ్ల తీరును పరిశీలించారు. టర్నోవర్ సక్రమంగా చేస్తున్నారా? లేదా అనే కోణంలోనూ అధికారులు పరిశీలన చేశారు. యజమానులను ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో చేపట్టిన దాడుల్లో భాగంగా పట్టణంలోని అన్ని హోటళ్లపై ఈ దాడులు నిర్వహించినట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు వెల్లడించారు. చెల్లింపుల్లో తేడాలుంటే జరిమానాలు విధించడం, తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరిపిన దాడుల్లో రికార్డులను పరిశీలించారు. కంప్యూటర్లలో బిల్లుల ఆధారంగా జీఎస్‌టీ చెల్లింపులు ఉన్నదీ లేనిదీ విచారణ పూర్తయ్యాక తెలుస్తుందని అధికారులు తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారుల దాడులతో హోటళ్ల యజమానులు ఒక్కసారిగా కలవరపాటుకు గురయ్యారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు

పరిశుభ్రత పాటించాలి

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరులో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ రాజబాబు పాల్గొన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్లాస్టిక్ ఇతర రసాయన పదార్థాల కారణంగా పరిసరా లు విషపూరితంగా మారుతాయని, భవిష్యత్తు తరాల కోసం వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు, అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల పరిశుభ్రతే లక్ష్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ప్రతి ఇంటి నుంచి వేరు చేసిన తడి చెత్తను, పొడి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సంపద సృష్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం హైస్కూలులో 'ముస్తాబు' అనే కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. బీసీ కాలనీలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను అంకమ్మ తల్లి ▶ 2లో

'అంగన్‌వాడీ'ల ద్వారా మంచి సేవలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పనితీరు బాగుండాలని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పనితీరు ఆధారంగా వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలు, ఆయాలపై ఉందన్నారు. ఐదు



మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్, జిల్లా అధికారులు

అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు ఖాళీ కావడంతో ఆ స్థానంలో ఆయాలకు పదోన్నతి కల్పిస్తూ జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే తొమ్మిది మంది ఆయాలు, ముగ్గురు కార్యకర్తలు రాజీనామాలపై కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ పిడి రాధామాధవి, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిడిపివోలు పాల్గొన్నారు.

జిల్లాలో రబీ సీజనుకు సరిపడా యూరియా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో రబీ సీజనుకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా వ్యవసాయాధికారి కె అన్నపూర్ణమ్మ తెలిపారు. జిల్లాలో 2025-26కి గాను రబీ సీజన్‌కి అన్ని పంటలకు అవసరమైన 58,767 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక చేశామని చెప్పారు. జిల్లాలో అక్టోబరు 1 నాటికి 8,525 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఈ నెలాఖరు వరకు జిల్లాకు 32,059 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 32,847 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందు బాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ డిసెంబర్ ఆఖరికు ఇంకా 2,762 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకి రానుందని అన్నారు. జిల్లాలో అక్టోబరు 1నుంచి ఈ నెల 20 వరకు 27,313 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయి. ఈ నెల 20 నుంచి రాబోయే 21 రోజులకు గాను 7,442 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రస్తుతం 14,542 టన్నుల యూరియాను కోఆపరేటివ్ సొసైటీలలో, ఆర్ఎస్‌కెలలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్, హోల్ సేల్, కంపెనీ గోదాములలో ఎరువు రైతాంగానికి అందు బాటులో ఉంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎటు వంటి ఎరువుల కొరత లేదు. కనుక రాబోయే పంటకాలంలో కూడా యూరియాకు ఎటు వంటి కొరతా రాదని తెలిపారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసేప్పుడు బస్తాపై ముద్రించిన ఎంఆర్‌పి ధరలను చూసుకుని, దాని ప్రకారం నగదు చెల్లించి, తప్పనిసరిగా డీలరు నుంచి రసీదు పొందాలని చెప్పారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అందినట్లే అంది..

(మొదటిపేజీ తరువాయి)

ఇంతమాత్రానికి అవిశ్వాసం పెట్టాలా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తల పండిన రాజకీయ నేతలకు ఎంతమంది సభ్యుల మద్దతు ఉండాలో తెలియదా? అధికారులను అడిగి తెలుసుకోవచ్చు కదా... అని కొందరు టిడిపి నేతలే వాదిస్తున్నారు. వైసిపికి చెందిన కౌన్సిలర్లు మరికొందరు కూడా మద్దతు ఇచ్చేందుకు ఆనాడు సిద్ధంగా ఉన్నా ఎందుకు ఉపయోగించుకోలేదో అర్థం కావడం లేదంటున్నారు. వక్కలగడ్డ కుటుంబాన్ని రాజకీయంగా అభాసుపాలు చేయడానికి ఈ విధమైన నాటకీయ పరిణామాలు జరిగాయా? అనే కోణంలోనూ టిడిపి శ్రేణులే అనుమానం వ్యక్తం చేయడం గమనార్హం.!

పరిశుభ్రత పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

దేవాలయం ఎదురుగా 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అనుముల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండలం మురళి, మండవ ప్రసాద్, కొండలేదు సొసైటీ అధ్యక్షులు ఉన్నం కొండలరావు, చెరుకూరు సొసైటీ అధ్యక్షులు వడ్డే మాల్యాద్రి, దాసరి కృష్ణారావు, డిపివో వెంకటేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో కేశవవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్తు సీఈవో చిరంజీవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, తహశీల్దార్ పుల్లారావు, జిల్లా అంగన్‌వాడీ పిడి ఎస్ సువర్ణ, సిడిపివో బి సుశీల దేవి, వివిధ శాఖల అధికారులు, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 3
ఆదివారం 21 డిసెంబర్ 2025

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి- వెలిగండ్ల

ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు కలెక్టర్లుగా, ఇంజినీర్లుగా, ఉపాధ్యాయులుగా, లెక్చరర్లుగా, శాస్త్రవేత్తలుగా ఉన్నత స్థాయికి చేరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుభ్రతే ఆరోగ్యం -ఆరోగ్యమే ఆయుషు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోబో పనిచేసే విధానాన్ని గురించి విపులంగా ఎమ్మెల్యేకు వివరించారు, చేతులు పరిశుభ్రంగా చేసుకోవాలని ప్రత్యక్షంగా చేసి ఎమ్మెల్యేకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి ఒక్కరికి జ్ఞానం ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకు ఉదాహరణ వెలిగండ్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రావి జితేంద్ర కనిగిరి నియోజకవర్గం తరపున మాక్ సెంబ్లీలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు శిక్షణ పొంది ప్రభుత్వం పెట్టిన పరీక్షల్లో ఉత్తీర్ణులై అనుభవం కలిగినవారన్నారు. అలాంటి ఉపాధ్యాయుల బోధన భావితరానికి విద్యార్థులకు బాగుంటుందని తెలిపారు. విద్యార్థులు పరిశుభ్రత తో పాటు క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి పిల్లవాడు తమ ఇంటిలో తల్లిదండ్రులు పరిశుభ్రం గా ఉండేటట్టు చేయాలన్నారు.పాఠశాలలో అసంపూర్తిగా భవనాలను త్వరలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మిస్తామని తెలిపారు. పాఠశాలకు సంబంధించి ఏ విషయమైనా నిర్భయంగా తన వద్దకు వచ్చి తెలపాలన్నారు. అందుకు తాఉన సానుకూలంగా ఉంటానని తెలిపారు. అనంతరం ఇదే పాఠశాల నుంచి జాతీయస్థాయికి ఖోఖో పోటీలకుఎంపికైన విద్యార్థిని, మాక్ అసెంబ్లీ పాల్గొన్న విద్యార్థి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి ఎస్సి సెల్ కార్యదర్శి గోనా ప్రతాప్,ఎంపీపీ రామన మహాలక్ష్మి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరారెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, ఏరువ చెంచిరెడ్డి, మీనిగా కాశయ్య, కేసరి రమణారెడ్డి,సానా జైపాల్ రెడ్డి, కొండు విజయభాస్కర్, రెడ్డి బొబ్బ తిరుపతిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్లు, ముక్కు శ్రీనివాసరెడ్డి, మొటాటి వెంకట సుబ్బారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, కారంపూడి కష్ణారావు,సోము చౌడారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గౌసియా బేగం, తహాశీల్దారు వాసు, ఎంపిడిఒ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల చేతుల పరిశుభ్రతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



భారత ఆహార సంస్థ సందర్శనలో విద్యార్థులు

భారత ఆహార సంస్థ సందర్శన

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కీటక శాస్త్రానికి సంబంధించిన కోర్సులో భాగంగా ఒంగోలులోని భారత ఆహార సంస్థను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు గిడ్డంగులలో ఉండే ఆహార ధాన్యాలపై వచ్చే వివిధ రకాల పురుగులు మరియు అవి నష్టపరిచే విధానం, వాటి నివారణకు భారత ఆహార సంస్థ అవలంబిస్తున్న కొత్త రకాల రసాయన మరియు రసాయనేతర పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆహార ధాన్యాల నాణ్యతను పరీక్షించారు. ఫోర్టిఫైడ్ ఆహారం యొక్క ఉపయోగాలను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీటక శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.చైతన్య, ఉద్యాన విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.గౌతమి, భారత ఆహార సంస్థ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి గ్రామ ప్రజలు కుక్కలతో బెంబేలెత్తిపోతున్నారు. కుక్కలు వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు వాహనదారులు హడలిపోతున్నారు. రాత్రి వేళలో కుక్కలు రోడ్డు మధ్యలో నిలుచుని వాహనాలను వెంబడిస్తున్నాయని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. వాహనాలను కుక్కలు వెంబడించే సమయంలో వాహనదారుడు అదుపుతప్పి క్రిందపడి గాయపడినా సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదయం వాకింగ్ చేయడానికి వస్తే కుక్కలు వెంట పడుతున్నాయని వాకర్లు భయాందోళన చెందుతున్నారు. కుక్కలు రోడ్లపై గుంపుగా ఉండడంతో చిన్నపిల్లలు, మహిళలు వంటరిగా బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను పట్టించి ఇతర ప్రాంతాల్లో వదిలిపేట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనచోదకులు కోరుకుంటున్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం : ఉగ్ర

ప్రజాశక్తి - వెలిగండ్ల

అంగన్‌వాడీలు చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. వెలిగండ్ల, సిఎస్‌పురం, హనుమంతునిపాడు మండలాలకు చెందిన అంగన్‌వాడీలకు 5జీ స్మార్ట్ ఫోన్లు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంగన్‌వాడీలకు కూటమి ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు ఏ ప్రభుత్వమూ కల్పించలేదన్నారు. అంగన్‌వాడీలకు నివేశన స్థలం మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఆశా బేగం, డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, టిడిపి అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, డిసిఎంహెచ్ మాజీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, గోన ప్రతాప్, ఏరువ చెంచిరెడ్డి, కేసరి రమణారెడ్డి, మీనిగా కాశయ్య, సానా జైపాల్ రెడ్డి,సోము చౌడారెడ్డి , మొటాటి వెంకటసుబ్బారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్లు, ముక్కు శ్రీనివాసరెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, అక్కి శ్రీనివాసరెడ్డి, కొండ విజయ భాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలకు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య

ప్రజాశక్తి-జరుగుమల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నినట్లు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య తెలిపారు. అందులో భాగంగానే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ ఉపాధిని హరించే జీ-రామ్-జీ అనే నూతన బిల్లును లోక్‌సభలో బలవంతంగా ఆమోదింపజేసినట్లు తెలిపారు. దానికి వ్యతిరేకంగా కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుమాడు గ్రామంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ నూతన చట్టం గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, కూలీలకు పొట్ట గొడుతుందన్నారు. పేదల ఉపాధిపై, జీవనంపై బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ మోడల్‌ను అమలు చేయటం దుర్మార్గమన్నారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే, ఈ రోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేసుపోగు మోజెస్, గడ్డం సాల్మన్, కొప్పోలు రామారావు, ఎం. అంజయ్య, చిరంజీవి, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కౌలు రైతు సంఘం నాయకులు



అంగన్‌వాడీలకు స్మార్ట్ పోన్లు అందజేస్తున్న ఎంపిపి

మొక్కుబడిగా మండల సమావేశం

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి బెల్లం నిర్మల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశం టి, బిస్కెట్ల కోసమే నిర్వహించినట్లుగా సాగింది. సమావేశంలో గ్రామాల అభివృద్ధి, రైతులకు అందాల్సిన సబ్సిడీ పరికరాలు, ప్రజల సమస్యల పై స్పందించే వారే కరువయ్యారు. వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. అనంతరం అంగన్‌వాడీలకు ఎంపిపి బెల్లం నిర్మల సత్యానారాయణ 5జీ స్మార్ట్ పోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమణమూర్తి, డిప్యూటీ ఎంపిడిఒ కామేశ్వరరావు, డిప్యూటీమ తహశీల్దారు ప్రసన్నేశ్వరి, పిఆర్ ఎఇ శేషగిరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ పౌల్‌రాజ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలులోని సాయిబాబా సెంట్రల్ స్కూల్‌లో జిల్లా విద్య, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ విభాగంలో శింగరాయకొండ, మండలం పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ పాఠశాల జిల్లా విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ప్రాజెక్టును ప్రదర్శించిన విద్యార్థులు పి.హర్షవర్ధన్ 9వ తరగతి, పి.జస్వంత్ 8వ తరగతి, వారికి గైడ్ చేసిన ఎస్. సూర్య నారాయణ, శ్రీనివాసరావును జిల్లా విద్యాశాధికారి సివి.రేణుక మోమెంటో, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలో ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు, వారికి గైడ్ చేసిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. పద్మజ, ఉపాధ్యాయులు అభినందించారు.



టంగుటూరులో పర్యటిస్తున్న డాక్టర్ సీతారామయ్య

రోడ్లు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-టంగుటూరు

తమ గ్రామంలో రోడ్లు. కాలువలు నిర్మించాలని పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్‌ను కామేపల్లి సీతారామయ్య గ్రామస్తులు కోరారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా టంగుటూరు అంబేద్కర్ నగర్, ఎస్‌సి కాలనీల్లో డాక్టర్ సీతారామయ్య శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టుమిషన్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచి బెల్లం జయంత్ బాబు, పిఎసి చైర్మన్ మక్కెన హరిబాబు, టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, టంగుటూరు ఉప సర్పంచి కామని వెంకటరావు, మక్కెన వెంకటరావు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సభ్యులు ఎవి రమణకు నివాళి

ప్రజాశక్తి - చీరాల, చిన్నగంజాం

సిపిఎం సీనియర్ కార్యకర్త, సిఐటియు జిల్లా కమిటీ మాజీ సభ్యులు, ఎపిఎస్ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ చీరాల డిపో మాజీ కార్యదర్శి ఎవి రమణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృఋతదేహాన్ని చిన్నగంజాంలోని ఆయన స్వగృహానికి తరలించారు. చినగంజాంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం చీరాల డివిజన్ కార్యదర్శి ఎన్ బాబురావు మాట్లాడుతూ కామ్రేడ్ ఎవి రమణ చీరాల ప్రజా ఉద్యమంలో ప్రజా సమస్యలపై పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన మరణం సిపిఎం ఉద్యమానికి తీవ్రం లోటని ఆయన సేవలు కొనియాడారు. మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు పి కొండయ్య, జి ప్రతాప్, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు బొమ్మిడి శ్రీనివాసరావు, వైవి రావు, రామిరెడ్డి, రాంప్రసాదరెడ్డి, రామ్మోహనరావు, కుర్రా రామారావు, డి నారపరెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సభ్యులు మీరావలికి నివాళి

ప్రజాశక్తి - మార్టూరు

సిపిఎం సీనియర్ సభ్యులు షేక్ మీరావలి అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని సిపిఎం నాయకులు బత్తుల హనుమంతరావు తెలిపారు. మండలంలోని వలపర్లలో మృతి చెందిన మీరావలికి శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో వలపర్ల కార్యదర్శి షేక్ గఫూర్, రైతు సంఘం నాయకులు కందిమళ్ళ రామ కోటేశ్వరరావు, వీరవల్లి కృష్ణమూర్తి, బోడెంపూడి సూరిబాబు, ఎనికపాటి రాంబాబు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న వనమ రామకృష్ణారావు

జాతీయస్థాయి పిపిటి పోటీలు

ప్రజాశక్తి - వేటపాలెం

జాతీయ స్థాయిలో జరిగిన పిపిటి పోటీల్లో స్థానిక సెయింట్ ఆన్స ఇంజినీరింగ్ కాలేజీ బిటెక్ విద్యార్థిని మొదటి బహుమతి సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు శనివారం తెలిపారు. ఇటీవల గుంటూరు కల్లం హరనాథరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి జాతీయ స్థాయి స్టూడెంట్ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్ సంకల్ప్ 2025 నందు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీల్లో తమ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం 2వ సంవత్సరం విద్యార్థి ఒ లక్ష్మి మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. గ్రీన్ హౌస్ అనే అంశంపై బహుమతి సాధించినట్లు సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి కిరణ్ కుమార్ తెలిపారు. అధునాతన సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థుల నైపుణ్యం అభివృద్ధి చేస్తఉన్నట్లు తెలిపారు. బహుమతి సాధించిన విద్యార్థిని లక్ష్మిని డాక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి తెలిపారు.

బెల్ట్ షాపులను కట్టడి చేయండి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడులో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యాన్ని పారిస్తున్నాయని, ఈ మద్యం వలన అనేక కుటుంబాలు సర్వనాశనమై పోతున్నాయని, వెంటనే ఈ షాపులను మూసివేయాలని కోటపాడు దళితులు కోరారు. ఈ మేరకు తహశీల్దారు సింగారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నాలుగు బెల్ట్ షాపులు నడుస్తున్నాయని తెలిపారు. ఈ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి అనేకమంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎస్సీ కాలనీలో ఈమద్యం వలన ఆరు కుటుంబాలు విచ్ఛిన్నమైపోయాయని, భార్యాభర్తలు విడిపోయారని, వాళ్ల పిల్లలు చదువులకు దూరమై, జీవితంలో నాశనమై పోతున్నాయని తెలిపారు. ఈనెల 8న బెల్ట్ షాపులపై మహిళలు దాడి చేసి మద్యం సీసాలు తగులు పెట్టారని, ఎక్సైజ్ అధికారులు వచ్చి తనిఖీ చేసి మద్యం సీసాలు ఎక్కడా లేవని చెప్పారని, మరుసటి రోజు నుండే మళ్లీ ఆ బెల్ట్ షాపుల్లో మద్యం అమ్ముతున్నారని చెప్పారు. బెల్ట్ షాపుల నిర్వహణలో అధికారులు, నాయకుల పాత్ర ఉందని, అందువల్లనే బెల్ట్ షాపులు ధైర్యంగా నడుపుతున్నారని వినతి పత్రంలో చెప్పారు. తక్షణమే ఈ బెల్ట్ షాపులు కట్టడి చేయకపోతే పేదలు సర్వనాశనమైపోతారని, అధికారులు తక్షణం చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను కట్టడి చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న కోటపాడు దళితులు

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి - పంగులూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని, పేరు మార్చి చట్టం నీరుగార్చే ప్రయత్నాన్ని మానుకోవాలని ఉపాధి కూలీలు కోరారు. ఈ మేరకు తహశీల్దారు సింగారావుకు వినతిపత్రం అందజేశారు. కూలీలు పనుల కోసం వలసలు పోకుండా పనిచేసుకుంటున్నారని తెలిపారు. వేసవిలో పేదలకు ఈ పథకం అండగా నిలుస్తుందని చెప్పారు. చట్టంగా ఉన్న ఈ పథకాన్ని మార్చారని, దీనివలన పేదలు ఇబ్బంది పడే ప్రమాదం ఉందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న నిధులను తీసుకొని ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. పథకానికి నిధులు తగ్గించి, ఈ పథకాన్ని పేదలకు దూరం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని చెప్పారు. ఈ పథకాన్ని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గానే కొనసాగించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, ఆదుమ్ సాహెబ్, జి అంజయ్య, నాయపాము ప్రభా కర్, నతానియేలు, తలపనేని రామారావు, రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధి కూలీలు

మార్టూరు సిఐగా యార్లగడ్డ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మార్టూరు

మార్టూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా గుంటూరు రేంజి విఆర్ నుంచి యార్లగడ్డ శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పని చేసిన మాదినేని శేషగిరిరావు రేంజి విఆర్‌కు బదిలీ అయ్యారు. అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నూతన సిఐ హెచ్చరించారు. ఎలాంటి సమాచారం తెలిసినా తమ దృష్టికి తేవాలని కోరారు. అనంతరం ఎస్పీ ఉమామహేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐని మార్టూరు ఎస్ఐ షేక్ సైదా, ఎఎస్ఐ మహబూబ్ బాషా, కోటేశ్వరరావు, సిబ్బంది అభినందించారు.



సిఐ వై శ్రీనివాసరావు

తానా సహకారంతో మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - నగరం

తానా సహకారంతో 2వేల మంది 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ చేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని అల్లపర్రు జిల్లా పరిషత్ హై స్కూలు, ఉల్లిపాలెంలో సోమవారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎంఇఒలు, రోటరీ సభ్యులు, యుటిఎఫ్ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థల హెచ్‌ఎంలు సమన్వయంతో విద్యార్థులు, ఆ విద్యాసంస్థ ప్రతినిధులు ఉల్లిపాలెం రావాలని ఆహ్వానించారు.



మాట్లాడుతున్న అకడమిక్ అధికారి బి మోజెస్

విద్యా ప్రమాణాల పెంపుకు కృషి

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థవంతమైన బోధనకు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఎంతగానో దోహద పడుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి బి మోజెస్ అన్నారు. అప్పికట్ల ఉన్నత పాఠశాల్లో సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు ఎఫ్‌ఎల్‌ఎన్ మెటీరియల్ విద్యార్థులకు అందించారు. జిల్లాలో 79 స్కూల్ కాంప్లెక్స్‌లకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 13 రకాలతో కూడిన ఎఫ్‌ఎల్‌ఎన్ మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. మరి కొంత మెటీరియల్ రావాల్సి ఉందని, త్వరలో అందజేస్తామని అన్నారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి వి కిరణ్ బాబు, క్లస్టర్ సిఆర్‌పి టి మాణిక్యరావు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సదస్సు

ప్రజాశక్తి - ఇంకొల్లు

రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, కార్యదర్శి తగిరస వీరాంజనేయులు ఇంకొల్లు కృష్ణా నగర్‌లోని వీరాంజనేయులు భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం పెన్షనర్ల సమస్యలపై బ్యాంకు అధికారులు వివరిస్తారని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. బ్యాంకుల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

ఖోఖో పోటీల్లో ప్రకాశందే హవా



ప్రకాశం, చిత్తూరు జట్ల మధ్య హెూరాహెూరీ పోరు

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక జూనియర్ కాలేజీలో 44వ జూనియర్ బాల, బాలికల ఖోఖో పోటీల్లో 2వ రోజైన శనివారం హెూరాహెూరీగా పోటీలు జరిగాయి. బాలురు, బాలికల జట్లలో ప్రకాశం జిల్లాకు చెందిన జట్లదే హవా అనిపించింది. వివిధ జిల్లాల మధ్య పోటీ జరిగి గెలుపొందిన జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న జట్టలో బాలుర విభాగానికి ప్రకాశం, కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం, చిత్తూరు, తూర్పు గోదావరి, కృష్ణ జిల్లాలకు చెందిన జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. బాలికల విభాగంలో అనంతపురం, విజయనగరం, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. అంతకుముందు బాలుర విభాగంలో కడప జిల్లాపై ఆరు పాయింట్ల తేడాతో తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాపై 8 పాయింట్లు తేడాతో విశాఖపట్నం, పశ్చిమ గోదావరిపై18 పాయింట్లు తేడాతో కర్నూలు, అనంతపురంపై 2పాయింట్లు తేడాతో గుంటూరు, శ్రీకాకుళంపై 12 పాయింట్ల తేడాతో చిత్తూరు, నెల్లూరుపై 2 పాయింట్లు తేడాతో తూర్పు గోదావరి, కడపపై 2 పాయింట్లు తేడాతో విశాఖపట్నం, కర్నూలుపై 2 పాయింట్లు తేడాతో విజయనగరం, గుంటూరుపై 4 పాయింట్లు తేడాతో కృష్ణ, శ్రీకాకుళంపై 14 పాయింట్లు తేడాతో ప్రకాశం, తూర్పు గోదావరిపై 16 పాయింట్లు తేడాతో విశాఖపట్నం, వెస్ట్ గోదావరి పై 16 తేడాతో విజయనగరం, చిత్తూరుపై 11 పాయింట్లు తేడాతో ప్రకాశం జట్లు విజయం సాధించాయి. బాలికల విభాగంలో నెల్లూరుపై ఒక్క పాయింట్ తేడాతో చిత్తూరు జిల్లా, కృష్ణపై 2 పాయింట్లు తేడాతో విశాఖపట్నం, కడపపై 2 పాయింట్లు తేడాతో విజయనగరం, పశ్చిమ గోదావరిపై 2పాయింట్లు తేడాతో కర్నూలు, గుంటూరు పై 2పాయింట్లు తేడాతో అనంతపురం, విశాఖపట్నం పై 22 పాయింట్లు తేడాతో చిత్తూరు, కృష్ణ పై 8 పాయింట్లు తేడాతో నెల్లూరు, విజయనగరంపై 2పాయింట్లు తేడాతో ప్రకాశం, వెస్ట్ గోదావరిపై 14 పాయింట్లు తేడాతో శ్రీకాకుళం, గుంటూరుపై 4పాయింట్లు తేడాతో ఈస్ట్ గోదావరి, నెల్లూరుపై ఆరు పాయింట్ల తేడాతో విశాఖపట్నం, కడపపై 2 పాయింట్లు తేడాతో ప్రకాశం, కర్నూలుపై 2 పాయింట్లు తేడాతో శ్రీకాకుళం, కృష్ణపై 6 పాయింట్ల తేడాతో చిత్తూరు గెలుపొందాయి. ఈస్ట్ గోదావరిపై 2పాయింట్లు తేడాతో అనంతపురం గెలుపొందింది. మొదట్లో 2 జట్లు పైకాగా తరువాత జరిగిన పోటీలో అనంతపురంకు 18, ఈస్ట్ గోదావరికి 16 పాయింట్లు వచ్చాయి. దీంతో అనంతపురం గెలుపొందినట్లు ప్రకటించారు.



ప్రకాశం, కడప బాలికల జట్ల మధ్య ఆసక్తికర పోటీ



నిరసన తెలుపుతున్న 104 ఎంఎంయు ఉద్యోగులు

డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద శనివారం నాడు ఆందోళన చేపట్టారు. అనంతరం డిఎంహెచ్ఒకు అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రవివర్మ, డివిజన్ కన్వీనర్ శ్రీకాంత్, వంశీరెడ్డి, కళ్యాణి, కరుణ, కృప, చరణ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డిసెంబర్ 14 నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఒంగోలు విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో కర్నూలు రోడ్డు, సెయింట్ జెవియర్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వర్లు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులతో విద్యుత్ పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టౌన్ డిఈఈ కెవిపి.రంగారావు, ఏఈ ఈ శివప్రసాద్, స్కూల్ అకడమిక్ ఇన్చార్జ్ జి.సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న విద్యుత్ అధికారులు



గణితం పాఠాలను బోధిస్తున్న తహశీల్దార్ శ్రీనివాసరావు

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

ప్రజాశక్తి-కొండపి

ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని కొండపి తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ముస్తాబు కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు ఆయన గణితం, ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టతరమైన పాటలను కూడా ఇష్టం చేసుకుని చదివితే సులభతరంగా ఉంటాయని అన్నారు.బట్టీ పట్టే విధానం నుంచి అర్థం చేసుకొని చదువుకునే విధానం అలవర్చుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి, ఉతికిన బట్టలు ధరించుకోవాలని, పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. అనంతరం పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, కార్యాలయ సిబ్బంది, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

ప్రజాశక్తి-కొండపి

ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ చుట్టు ఉన్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని ఎంపిడిఒ రామాంజనేయులు విద్యార్థులకు సూచించారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కొండపి మండలం కొండపి గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపిడీఓ కార్యాలయం నుంచి జెండా చెట్టు సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. జెండా చెట్టు సెంటర్ నందు విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో మొక్కలను సర్పంచ్ కొమ్ము సుశీల, ఎంపీడీఓ నాటారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము సుశీల పంచాయితీ కార్యదర్శి రాంమోహనరావు, పంచాయతీ సిబ్బంది, కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం..అనుసరణీయం

- కలెక్టర్ రాజాబాబు - ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ మానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయ మని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఒంగోలు, అంబే ద్కర్ భవనంలో డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో శని వారం సెమీ క్రిస్మస్ వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా కలె క్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, జాలి, క్షమ మార్గాలు మనందరికీ అనుసరణీయమని తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి.. అందరికీ కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.చినఓబులేసు, డిఆర్డిఏ పీడీ నారాయణ, డ్వామా పీడీ జి.జోసఫ్‌కుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ వెంక టేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, శ్రీధర్ రెడ్డి, కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చిన్నారికి కేక్ తినిపిస్తున్న కలెక్టర్ రాజాబాబు

జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆర్‌టిసి చైర్మన్ సురేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పారిశుధ్య కార్మికులకు కాంట్రాక్టర్లు జీతాలు సకాలంలో చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపిఎస్ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి సూచించారు. శనివారం నాడు ఒంగోలు ఆర్‌టిసి బస్టాండ్‌లో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బస్టాండులో జిల్లా ప్రజా రవాణా అధికారి జి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇహెచ్ఎస్ (ఉద్యోగ ఆరోగ్య భద్రత) సౌకర్యం ప్రతి కార్మికుడికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు జిల్లాలోని అన్ని బస్ స్టేషన్లలో పారిశుధ్యం మెరుగుపడేలా దాతల సహకారంతో డస్ట్ బిన్స్, మాప్‌లు సేకరించి సరఫరా చేయించాల న్నారు. ఒంగోలు బస్టాండులో ప నిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆప్రాన్లు, చీరలు, దుప్పట్లు బహూకరించారు. కార్గో విభాగంలో సేవలందిస్తున్న హమాలీలను శాలువాలతో సన్మానించారు. డిపోలో ఉత్తమ సేవలందిస్తున్న కండక్టర్లు, డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఒంగోలు డిపో మేనేజర్ జి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్(సి) మహబూబీ, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, హైర్ బస్ ఓనర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందిని సత్కరిస్తున్న ఆర్‌టిసి చైర్మన్

గెలుపు, ఓటములను సమానంగా చూడాలి

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామం సెయింట్ జాకబ్ హై స్కూల్‌లో శనివారం నాడు క్రిస్మస్ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యేను మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. క్రీడా ప్రాంగణంలో రిబ్బన్‌కట్ చేసి.. టోర్నమెంట్‌ను ప్రారంభించి.. క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గెలుపు, ఓటములను సమానంగా చూడాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం హయాంలో నియోజకవర్గంలో క్రీడల కోసం మినీ స్టేడియాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగిందని, క్రీడలకు ఎల్లప్పుడూ తమవంతు సహకారం ఉంటుందన్నారు. క్రీడాకారులు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు శీలం కష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బైలడుగు బాలయ్య, ప్రముఖ వ్యాపారవేత్త గంజి వీరభద్రయ్య, ముండ్లపాడు ఉపసర్పంచి కడియం శేషగిరిరావు, టిడిపి నాయకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మార్కాపురం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని శ్రావణి హాస్పటల్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైసిపి ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సబ్సిడీపై పురుగు మందులు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

జాతీయ ఆహార భద్రత-పోషణ మిషన్ పథకం కింద రైతులకు 50 శాతం సబ్సిడీపై పురుగు మందులను మండల వ్యవసాయ అధికారి ఎన్. లక్ష్మీనారాయణ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మద్దలకట్ట గ్రామంలో కంది సాగు చేసిన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. పురుగు మందుల వాడకంపై అవగాహన కల్పించారు. అధికంగా పురుగు మందులు వినియోగించడం సరికాదన్నారు. అవసరమైన మోతాదులో పిచికారి చేస్తేగానీ పైరును ఆశించిన పురుగు నశించదన్నారు. అనంతరం కంది పంట సాగు చేసిన 20 మంది రైతులకు 30 బాటిళ్ల క్లోరిన్‌ట్రా నిలిప్రోలు, 20 బాటిళ్ల ఇమామెక్టిన్ బెంజోయేట్, 10 కిలోల తెగులు మందు, 10 లీటర్ల క్లోరోపైరిఫోస్, ఫార్ములా 425 కిలోలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది విశ్వనాథ్, లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



మందులపై అవగాహన కల్పిస్తున్న లక్ష్మీనారాయణ

పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం

టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల కేంద్ర పెద్దదోర్నాలలోని ఎబిఎం పాలెంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శనివారం పర్యటించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. అక్కడి పరిసరాలు అపరిశుభ్రతంగా ఉన్నాయి. రహదారులు అపరిశుభ్రంగా ఉన్నాయి. రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రూ. 20 లక్షల మేర నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ రహదారుల పనులను వారంలో మొదలు పెట్టేలా అధికారులు చూడాలని కోరారు. ఆయన వెంట ఎంపిడిఒ ప్రసూనాదేవి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి చిత్తూరి హరిక, మేజర్ పంచాయతీ అభివృద్ధి అధికారి నలగాటి శివకోటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు షేక్ మాబు, టిడిపి నాయకులు యేర్వ మల్లికార్జునరెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, వల్లపునేని కాశయ్య, చెంచయ్య, మౌలాలి, పి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి నివారణకు ధ్యానమే మార్గం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, ఆందోళనలకు ధ్యానం ఉత్తమ పరిష్కారమని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి స్పష్టం చేశారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి. కళ్యాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు, క్రమశిక్షణ లోపాలు తలెత్తుతున్నాయని, వాటి నివారణకు ధ్యానం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. మరో టీచర్ నళిని మాట్లాడుతూ 'వెల్‌బీయింగ్' అంటే ఆనందంగా, ఆరోగ్యంగా జీవించడం ఎలా అన్న అంశాన్ని ఉదాహరణలతో వివరించారు. శ్వాసపై ధ్యాస, శ్వాసకు సంబంధించిన ఆసనాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో సాధన చేయించారు. ఆలోచనలను నియంత్రించుకోవడంలో ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కుసుమ కుమారి, తెలుగు అధ్యాపకులు పి. యామిని అమ్మాజీ బోధన, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న అధికారులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - భట్టిపోలు

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఒ అధ్యక్షతన సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ బి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో, ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ఎంపీపీ డివి లలిత కుమారి, ఎంపీడీఓ సాతులూరి వెంకటరమణ, ఎంఇఒ నీలా దేవరాజు, తహశీల్దారు మేకా శ్రీనివాసరవు, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, స్థానిక ఎటిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, మండల సమాఖ్య కోశాధికారి కట్టా జ్యోతి, ఎడి శ్రీనివాసరావు, ఎపిఓ శివపార్వతి, కార్యదర్శు లు మిక్కిలి రాజేష్, డి ఉదయ్ భాస్కర్, ఎక్కలగడ్డ సురేష్, జంగం నవీన్, చిన్నం వర్జిల్ సాగర్, యగ్గోలు సురేష్, యస్వంత్ కింగ్స్, నిఖిల్ శామ్యూల్, గద్దే రవికుమార్, రవితేజ, అవినాష్, జాషువా, చోడాబత్తుని పాపారవు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

ముండ్లమూరు, మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి గ్రామంలో 5ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ జాస్మిన్ సూచించారు. ముండ్లమూరు పిహెచ్‌సి నుండి బస్టాండ్ సెంటర్ వరకు పోలియో అవగాహన ర్యాలీ, బస్టాండ్ కూడలిలో మానవ హారం నిర్వహించారు. మారెళ్ళ పిహెచ్‌సి ఆధ్వర్యంలో డాక్టర్ మధు శంకర్, డాక్టర్ వెంకటేష్ రెడ్డి మాట్లాడారు. ఎస్ఐ కె కమలాకర్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్ సుబ్బారావు, ఫార్మసిస్ట్ యుగంధర్ పాల్గొన్నారు.

బల్లికురవ : పల్స్ పోలియో విజయవంతం చేసేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కొప్పెరపాడులో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్హెచ్పి సునోనియా, ఎఎన్ఎం వీర కుమారి, ఆశ వర్కర్లు ప్రభావతి, రాణి, అల్లాబి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు దమ్ము అంజయ్య పాల్గొన్నారు.

పర్చూరు : పల్స్ పోలియో విజయవంతం చేయాలని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్, డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న వైద్య ఆరోగ్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి కో లోకేటెడ్ వైద్యులు డాక్టర్ సాయి ప్రశాంతి, ఎపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సంసుద్దీన్, ఎం శ్రీనివాసరావు, అబ్దుల్ ఖాదర్ జిలాని, తహశీల్దారు బ్రహ్మయ్య, తోకల కృష్ణమోహన్, కెఎస్ఆర్‌కె ప్రసాద్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కె సుబ్రహ్మణ్యచారి, ఎజి శ్రీనివాస రావు, సిడిపిఓ సుభద్ర, ఎంఈఓలు శివ కోటేశ్వరరావు, వెంకటరామయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యకర అలవాట్లు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

విద్యార్థులు చక్కటి ఆరోగ్య అలవాట్లు అలవర్చుకోవాలని ప్రత్యేక అధికారి పి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం శనివారం ప్రారంభించారు. స్థానిక కెజిబివిలో జరిగిన ముస్తాబు ప్రారంభంలో ఎంపిడిఒ శ్రీదేవి, ఎంఇఒ షేక్ కాలేషావలితో కలిసి పాల్గొన్నారు. ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం చాలా చక్కటి కార్యక్రమం ప్రారంభించిందని అన్నారు. కెజిబివి ప్రిన్సిపాల్ ఆవుల సునీత పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌గా 'స్వయంపు' నియామకం

ప్రజాశక్తి - పంగులూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌గా వైసీపీ నాయకులు స్వయంపు హనుమంతరావును ఎంపిక చేశారు. ఈ మేరకు ఆయనకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. బిఎస్ఎన్ఎల్ అధికారులకు ఆయన పేరును సిఫార్సు చేయటంతో అధికారులు ఉమ్మడి ప్రకాశం జిల్లా డైరెక్టర్‌గా నియమించారు. కార్యక్రమంలో గుంటూరు పిజిఎంటిడి సప్పరపు శ్రీధర్, గుంటూరు డీజీఎం పివి గిరిబాబు, ఒంగోలు డిఈ డివిఎల్ చంద్రశేఖర్, ఒంగోలు ఎస్‌డిఈ జి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని కూచిపూడిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ర్యాలి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడారు. గ్రామ పరిశుభ్రత, పచ్చదనం ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్ర మంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, ఎంపిపి రాపర్ల నరేంద్ర, ఎంపిడిఒ మారుతి శేషమాంబ, డిప్యూటీ ఎంపిడిఒ జొన్నలగడ్డ వినయ్ బాబు, కూచిపూడి పంచాయతీ కార్యదర్శి బి తిరుమలరావు పాల్గొన్నారు.

పంగులూరు : పర్యావరణ హిత, వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలు అవలంబించాలని ప్రత్యేక అధికారి ఎం అనం తరాజు అన్నారు. బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ కె స్వరూపరాణి, తహశీల్దారు సింగారావు, డిప్యూటీ ఎంపిడిఒ పి శ్రీనివాసరెడ్డి, మెడికల్ ఆఫీ సర్ డాక్టర్ బాల రాజేశ్వరి, ఎపిఎం కోటేశ్వరరావు, ఎపిఓ కె సంతోషం, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సీతారా వమ్మ, హెచ్ఎం రఘురామయ్య పాల్గొన్నారు.

పర్చూరు : ఉప్పుటూరు పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర నిర్వహించారు. డాక్టర్ దాసరి చంద్రశేఖర్



అమృతులూరులో ర్యాలీలో ఎమ్మెల్యే ఆనందబాబు

విద్యార్థినీ, విద్యార్థులకు పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. కమిషనర్ డి రవీంద్ర మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వర్మీ కంపోస్టు తయారీ విధానంపై అవగాహన కల్పించారు. పట్టణంలోని విండ్రో కంపోస్ట్ ప్లాంట్ నందు తయారు సేసిన విండ్రో కంపోస్ట్ ఎరువును టెర్రస్ గార్డెన్, హోమ్ గార్డెన్ నిర్వహించే వారికీ అందజేయనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద్రా కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి పాల్గొన్నారు.

రేపల్లె : గ్రామాలు, పట్టణాల పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు పేర్కొన్నారు. పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో మానవ హారం ఏర్పాటు చేశారు. చిన్నతనం నుంచి వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. తహశీల్దారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బల్లికురవ : మండలంలోని మల్లాయపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ శనివారం నిర్వహించారు. పారిశుద్యంపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ పరిశుభ్రత కోసం తీసుకోవాల్సిన అంశాలు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కుసుమకుమారి, డిప్యూటీ ఎంపిడిఒ సుమతి పాల్గొన్నారు.

వేమూరు : మండలంలోనీ కుచ్చెళ్ళపాడు పంచాయతీలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సర్పంచ్ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన 'స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర' నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రవికుమార్, తహశీల్దారు బి సుశీల, డిప్యూటీ ఎంపిడిఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -మార్టూరు

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం మార్టూరు అధ్యక్ష, కార్యదర్శులు కొరిటాల రామారావు, ఎంఎస్ చిట్టిబాబు అధ్యక్షతన పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఉపఖజానా అధికారి మద్ది సుబ్బారావు మాట్లాడుతూ ఖజానా పరిధిలో విశ్రాంతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గతంలో రిటైర్ అయి పెన్షన్ లేక బాధపడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సుప్రీమ్ కోర్టులో ప్రజా ప్రయోజనం వ్యాజ్యం వేసి విజయం సాధించిన డిఎస్ నకార చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం



రావుల బాపయ్యను సత్కరిస్తున్న దృశ్యం

70ఏళ్లు నిండిన 24 మంది విశ్రాంత ఉద్యోగులకు సన్మానం చేశారు. విశ్రాంత ఉద్యోగుల ప్రయోజనాల కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న రావుల బాపయ్య చౌదరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోటుపల్లి అంకయ్య, దుడ్డు రాజేంద్ర బాబు, కరణం లక్ష్మయ్య, ఐనాల హరిప్రసాద్, షేక్ కమాలుద్దీన్, కొయ్యలమూడి హనుమంతరావు పాల్గొన్నారు.



విజేతలకు పతకాలు అందిస్తున్న నిర్వాహకులు

విజయవంతంగా బీచ్ వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంకలో రెండు రోజులపాటు రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలు అప్పికట్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పికట్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం యువి సుధారాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో వాలీబాల్ క్రీడల పట్ల మరింత ఆసక్తి పేంచేందుకు ఆహ్లాదకరమైన సూర్యలంక బీచ్ వాతావరణంలో పోటిలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఎపి ఎస్‌జిఎఫ్ సౌజన్యంతో జరిగిన బీచ్ వాలీబాల్ పోటీల్లో విజేతలకు వాలీ బాల్ స్టేట్ అబ్జర్వర్లు రజనీ నాయక్, శిరీష ట్రోఫీ, పతకాలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో భర్తిపూడి సర్పంచి ఆచంట అమరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెట్టాలి

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థుల సుజనాత్మకతకు పదును పెట్టి శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆర్డిఓ పి గ్లోరియా అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ ఫెయిర్ 2025 నిర్వహించారు. జిల్లాలోని 25 మండలాల నుండి విద్యార్థులు రూపొందించిన 100 ప్రాజెక్టులు సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు. ఆర్డీఓతో కలిసి కమిషనర్ రఘునాథరెడ్డి, తహశీల్దారు షేక్ సలీమా సైన్స్ ఫెయిర్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల నుండి గ్రూపు విభాగంలో ఏడు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. వ్యక్తిగత విభాగం నుండి రెండు ప్రాజెక్టులు, ఉపాధ్యాయ విభాగంలో రెండు ఎగ్జిబిట్స్



సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థులు, ఉపాధ్యాయులకు డిఇఒ డి శ్రీనివాస్ సింగ్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఒ చిలుకూరి గోపి

నూరు శాతం ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో ఎంఇఒ చిలుకూరి గోపి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యంగా ప్రణాళికాబద్దంగా నిర్వహించాలని చెప్పారు. 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. కాంప్లెక్స్ ఛైర్మన్ హెచ్ఎం దేవేంద్రరావు మాట్లాడుతూ ప్రతిపాఠశాల్లో విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు తప్పనిసరిగా సాధించేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు అందరూ ప్రతి రోజూ తప్పనిసరిగా పాఠశాలలకు హాజరయ్యేలా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో మాట్లాడాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాఘవరెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, రవి, సిహెచ్‌వి నారాయణమ్మ, సుశీల, లక్ష్మినారాయణ, లక్ష్మి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తూ పనులు శనివారం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టిన పథకం ద్వారా నూతన విద్యుత్ లైన్ పనులు చేపట్టారు. గ్రామాల్లో విద్యుత్ నాణ్యత పెంచి, వ్యవసాయం, ఇతర రంగాలకు మెరుగైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అంతరాయాలు లేని విద్యుత్ సరఫరాతో పాటు, సోలార్ విద్యుత్ వినియోగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు



విద్యుత్ లైన్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

షేక్ కరిముల్లా, బడావలి, మేకల ఆదినారాయణ, మాథ్యూస్, బలరామిరెడ్డి, రవీంద్ర, రూబేను, అంజయ్య, చాంద్ బాషా, యమాను, మురళి పాల్గొన్నారు.



తహశీల్దారును కలిసిన విఆర్ఒల సంఘం నాయకులు

విఆర్ఒల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీని ఈనెల 20న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు అంబవరపు బాబయ్య, ఉపాధ్యక్షులు ఉదయగిరి సుమతి, కార్యదర్శి నూతలపాటి సుధాకర్, కోశాధికారి గొట్టిపాటి చంపారావు ఎన్నికైనట్లు అధ్యక్షులు బాబయ్య తెలిపారు. కమిటీని తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ పి గ్లోరియా

క్రీస్తు మార్గం అనుసరణీయం

ప్రజాశక్తి - బాపట్ల

ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గం చూపుతాయని ఆర్డీఓ పి గ్లోరియా అన్నారు. స్థానిక తహశీల్దారు షేక్ సలీమా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నిర్లక్ష్య డ్రైవింగ్ చేసిన వ్యక్తికి శిక్ష

ప్రజాశక్తి - భట్టిపోలు

మండలంలోని ఐలవరంకు చెందిన కటికల ఫౌల్ అనే వ్యక్తి తన ఇంటి ముందు కుర్చీలో కూర్చుని ఉండగా సాతులూరు శ్యామ్ కుమార్ అనే వ్యక్తి తన బైకుతో 2015 జనవరి 15న అతివేగంగా వచ్చి డీ కొట్టాడు. దీంతో ఫౌల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా శ్యామ్ కుమార్‌పై అప్పట్లో డబ్ల్యూహెచ్‌సి దేవమ్మ పిర్యాదు చేయడంతో అప్పటి ఎస్ఐ ఆర్ రవీంద్రరెడ్డి ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. ఈ కేసు పూర్వాపరాలు విచారించిన రేపల్లె సివిల్ కోర్టు న్యాయమూర్తి దేవి శ్రీ సాయి వాణి 4 నెలలు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం

ప్రజాశక్తి - సంతమాగులూరు

రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు అందించే విధానంపై ప్రదర్శన క్షేత్రాన్ని ఆత్మ సౌజన్యంతో ప్రదర్శన క్షేత్రాన్ని శనివారం నిర్వహించారు. ఎఒ షేక్ సైద మాట్లాడుతూ ఆఖరి దుక్కిలో జింక్ సల్ఫేట్ వేసుకుని కలియ దున్నడం వలన జింకులోపాలు రాకుండా అరికట్ట వచ్చని అన్నారు. అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని అన్నారు. పరిమితికి మించి ఎరువులు వాడితే దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఆత్మ అధికారి కోట రామిరెడ్డి మాట్లాడుతూ నేలలో భాస్వరం నిల్వల పరిమితికి మించి ఉన్నాయని అన్నారు. రైతు సేవా కేంద్రం సహాయకులు శేషానందరెడ్డి, రామాంజనేయులు, హరి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర భాగస్వాములు కావాలని, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న పేర్కొన్నారు. ఇంకొల్లు రోడ్డు నుండి బొమ్మలు సెంటర్‌కు చేరుకున్నారు. మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి మైనార్టీ డైరెక్టర్ షేక్ సంశుద్దీన్, ఆకుల శ్రీనివాసరావు, అడపాల కృష్ణ, షేక్ గౌస్ బాషా, తహశీల్దారు పి బ్రహ్మయ్య, ఎఒ శకుంతల, పి నారాయణరావు, ఎం శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, సిడిపిఒ సుభద్ర, హౌసింగ్ ఎఇ ఎం రామకృష్ణ, ఎపిఎం కె రామకృష్ణ, విఆర్ఓ శ్రీనివాసరావు, ఎపిఓ రమేష్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

రసాభాసగా కౌన్సిల్ సమావేశం

- టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం
- కోరంపై జరిగిన వాదోపవాదనలు
- కౌన్సిలర్ అనిల్ నెల రోజుల సస్పెన్షన్



కమిషనర్ ను ప్రశ్నిస్తున్న వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా ముగిసింది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తంగా మారింది. అభివృద్ధి అంశాలపై చర్చ జరగాల్సిన కౌన్సిల్ పరస్పర ఆరోపణలతో అట్టుడికింది. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునే ఉద్దేశంతోనే వైసీపీ కౌన్సిలర్లు సమావేశంలో గందరగోళానికి దిగారని టీడీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. దీనికి ప్రతిగా వైసీపీ కౌన్సిలర్లు తమదైన శైలిలో సరైన సంఖ్యాబలం లేకుండానే కోరం ఉందని ప్రకటించి సమావేశం నిర్వహించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు పక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ పరిణామాలపై వైసిపి కౌన్సిలర్లు తీవ్రంగా స్పందించారు. కోరం లేకుండా సమావేశం నిర్వహించడం మున్సిపల్ చట్టాలు, ప్రజాస్వామ్య నియమాలకు విరుద్ధమని ఆరోపించారు. అధికారంలో ఉన్న టీడీపీ నాయకత్వం కావాలనే నిబంధనలు పక్కనపెట్టి ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. కోరం లేకుండానే సమావేశం కొనసాగితే తీసుకునే ఏ నిర్ణయాలనైనా చట్టబద్ధం కాదని, ప్రజా వ్యతిరేక చర్యలుగా భావిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మెన్ మించాలా సాంబశివరావుపై వైసీపీ 29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనీల్ దుర్భాషలాడినట్లు ఆరోపణలు రావడంతో దీనిపై పెద్ద ఎత్తున విమర్శ, ప్రతి విమర్శలు జరిగాయి. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై చర్చలు జరగాల్సిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులును అగౌరపరచరంటు మంచి పద్ధతి కాదంటూ వైసీపీకి చెందిన 29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్‌ను ఒక నెల రోజుల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మెన్ ప్రకటించారు. చైర్మెన్‌ను అగౌరవ పర్చే విధంగా మాట్లాడటం క్షమార్హం కాదని అన్నారు. సమావేశ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చైర్మెన్ మించాలా సాంబశివరావు పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశానికి కనీసం 11 మంది కౌన్సిలర్లు హాజరైతే కోరం పూర్తవుతుందని తెలిపారు. నేటి సమావేశానికి 15 మంది కౌన్సిలర్లు హాజరైనట్లు వెల్లడించారు. అందువల్ల కోరం లేకుండా సమావేశం నిర్వహించారన్న వైసీపీ ఆరోపణల్లో నిజం లేదని వారు ఖండించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలతో గందరగోళంగా సాగినప్పటికీ చివరికి కౌన్సిలర్ సస్పెన్షన్‌తో ముగిసింది.

అంగన్‌వాడీల వ్యవస్థ బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి- చీరాల



ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు చొరవతో అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్‌ఫోన్లు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూపర్వైజర్లు, కార్యకర్తలు, ప్రాజెక్టు ఆఫీసర్లకు 5జీ మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు చేరనున్నాయని చెప్పారు. గౌరీ అమర్నాథ్, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ , మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య పాల్గొన్నారు.

'రాజకీయ అవతారంలో అధికారులు'

ప్రజాశక్తి - అద్దంకి



మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ అశోక్‌కుమార్

ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు రాజకీయ నాయకులుగా అవతారం మార్చుకుని ప్రజలను, వైసీపీ కార్యకర్తలను వేదిస్తున్నారని వైసీపీ ఇంచార్జి డాక్టర్ అశోక్ కుమార్ ఆరోపించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. పోలీసు యంత్రాంగం శాంతి భద్రతలను కాపాడాల్సింది పోయి సివిల్ కేసుల పంచాయతీ నడుపుతూ వైసీపీ కార్యకర్తలు, ప్రభుత్వాన్ని విమర్శించే వారిని తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. డాక్టర్ వృత్తి చేపట్టిన తనకు రాజకీయం, నియోజకవర్గం కొత్త అయినా ప్రజలకు దగ్గర అయ్యేందుకు చేసే ప్రయత్నంలో మీడియా సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. త్వరలో అద్దంకిలో పల్నాడు హాస్పిటల్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్లు కాకాని రాధా, ఆర్ శ్రీను, పి శ్రీదర్, జి జగన్ మోహనరెడ్డి పాల్గొన్నారు.

ముక్కోటి దర్శన ఏర్పాట్లపై చర్చ

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి సమావేశంలో ఈనెల 30న జరగబోవు ముక్కోటి ఏకాదశి, వచ్చేనెల 16న జరగబోవు స్వామివారి తెప్పోత్సవంకు భక్తులు ఎక్కువగా దర్శనానికి వచ్చేటట్లు చూడాలని పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావు, ఇఒ మదమంచి తిమ్మనాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో వేద పండితులు అవధాని, కోటా లక్ష్మీనారాయణ, సుదర్శనం సీతారామాంజనేయ చార్యులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మెట్ల నిర్మాణం

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక నాగుల చెరువు కట్ట వద్ద నూతనంగా మెట్ల రేవు నిర్మాణ పనులు చేపట్టారు. గతంలో అక్కడ పాత మెట్ల రేవు శిథిలావస్థకు చేరింది. నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ ఏజెళ్ల ప్రసన్నలక్ష్మి, వార్డు సభ్యులు బెల్లం సాంబయ్య, ఇన్చార్జి సెక్రెటరీ అడగడ్డ వెంకటేశ్వర్లు తెలిపారు. నాగుల చెరువు నుంచి నీరు బయటికి పోయే నిర్మాణం పూర్తిస్థాయిలో దెబ్బతిన్నట్లు అక్కడ నూతనంగా అవుట్ లెట్ నిర్మాణ పనులు చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ జెఈ జ్యోతి తెలిపారు. చెరువు సుబ్బర ప్రాజెక్టు క్లోరి నైజేషన్ చేయనున్నట్లు తెలిపారు.



ఉపాధి వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జీవనోపాధి వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్సీఎం చర్చి ఫాదర్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు రంగురంగుల నూతన వస్త్రాలు ధరించి గీతాలకు నృత్యం చేశారు. ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్ మాట్లాడారు. తమ స్కూల్లో విలువలతో కూడిన విద్యనందించడమే కాకుండా నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో ముందున్నట్లు చెప్పారు. గత నెలలో నిర్వహించిన పనెయిర్ ప్రోగ్రామ్లో విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహాయ సహకారంతో రూ.3,18.336 లక్షలు సేకరించిట్లు చెప్పారు. వచ్చిన ఆర్థిక సహాయంతో 43 నిరుపేద కుటుంబాలకు అవసరమైన నిత్యవసర సరుకులు, తోపుడు బండ్లు, చెక్క రిక్షాలు, కుట్టు మిషన్లు, విద్యార్థులకు అవసరమైన సైకిళ్లు, దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు, పెద్ద గ్రైండర్, ఇల్లు నిర్మించుకునేందుకు సిమెంట్ రేకులు, సిమెంట్ రాళ్లు, రోగులకు అవసరమైన మందులు ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ట్రిసా, అధ్యాపకులు పాల్గొన్నారు.

పంచాయతీల ఆదాయం పెంచుకోవాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పంచాయతీల ఆదాయ వనరుల పెంపుదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వామిత్వ పథకం ఉపయోగించుకోవాలని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద స్వంత ఆదాయ వనరుల పెంపు లక్ష్యంగా ఒకరోజు అవగాహన శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మహబూబ్ సుభానీ, కెజికె శ్రీనివాసన్, ఎం అబ్దుల్ రహమాన్, ట్రైనర్ గోపాలకృష్ణ, యేసన్న, భరత్, రమేష్ పాల్గొన్నారు.

స్వయం సమృద్ధి సాధనకు సర్వే

ప్రజాశక్తి - బాపట్ల

పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు పంచాయతీలు స్వయం సమృద్ధి సాధనకు స్వామిత్వ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపిడిఒ బి బాబు రావు అన్నారు. కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్ఒలు, సర్వే అసిస్టెంట్లకు జరిగిన శిక్షణలో మాట్లాడారు. గ్రామాల్లో సరిహద్దు వివాదాలు పరిష్కరించడానికి, ఇంటి స్థలంపై శాశ్వత హక్కులు కల్పించడమే లక్ష్యంగా జరుగుతున్న సర్వేలో సచివాలయం ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒలు జి రామకృష్ణ, పల్నాటి శ్రీరాములు, చక్రధరరావు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి - బల్లికురవ

స్వామిత్వ సర్వేపై సచివాలయ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాల గురించి ఎంపిడిఒ కుసుమకుమారి ఉద్యోగులకు వివరించారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే నిధులు అవసరమని తెలిపారు. ఆ నిధుల సమీకరణ ఏ విధంగా చేసుకోవాలనే అంశాలపై సిబ్బందికి డిప్యూటీ ఎంపిడిఒ సుమతి వివరించారు.

పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు

ప్రజాశక్తి - వేమూరు


రాష్ట్రంలో ఇంటింటికి కుళాయి ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించాలానే లక్ష్యంతో ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ అమరజీవి జలధార పథకానికి శంకుస్థాపన చేయటం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని అన్నారు.

23న ఒంగోలులో జాబ్ మేళా

జిల్లా ఉపాధి అధికారి కె రమాదేవి వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా ఈనెల 23న ఉదయం 10 గంటలకు జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి కె రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో జోయాలుక్కాస్ జ్యువెలరీ, ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్స్, భగీరథ కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అవేరీ డెన్నిసన్, ష్నైడర్ ఎలక్ట్రిక్, ఎంఆర్ఎఫ్, ఐసిఐసిఐ లాంబార్డ్, ఈనాడు, పేటీఎం కంపెనీలో "సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ట్రైనీ, ఫ్లోర్ హెూస్టెస్ అండ్ ఆఫీస్ బాయ్" మల్టీపుల్ ఓపెనింగ్స్, "ప్రొడక్షన్ కెమిస్ట్, ప్రాసెస్ ఇంజనీర్", అప్రెంటిస్ ట్రైనీ (ఆపరేటర్), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, తయారీదారు, సేల్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సెక్టార్లలో వివిధ రకాల ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఏదైనా టెన్త్, ఐ.టి.ఐ, డిప్లమో, ఇంటర్మీడియెట్, ఏదైనా డిగ్రీ చదువులు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఎంపికయిన అభ్యర్థులకు జీతం నెలకు రూ.15,300/- నుంచి రూ.40,000/- వరకు ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇస్తారన్నారు. జిల్లాలోని 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు ఆధార్ కార్డు, సరిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పని దినాలలో 08592 281776 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌వో సంఘం నాయకులు

వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు కల్పించండి

కలెక్టర్ పి రాజాబాబుకు సంఘ నాయకుల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని గ్రామ రెవెన్యూ అధికారులకు పదోన్నతులు కల్పించాలని కలెక్టర్ పి రాజాబాబును సంఘ నాయకులు కోరారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం కలెక్టర్‌ను ప్రకాశం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు కలసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేడ్ 2 విఆర్‌వోలకు గ్రేడ్ 1 విఆర్‌వోలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. గ్రేడ్ 1 విఆర్‌వోలకు సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పించాలని అన్నారు. జిల్లాలో వీఆర్వోలకు 6 ఇయర్స్, 12 ఇయర్స్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో వివిధ కారణాలతో సస్పెన్షన్‌కు గురైన వీఆర్వోలకు పెండింగ్ ఎంక్వయిరీలో పోస్టింగ్ ఇచ్చారని, వీరిపై అభియోగాలకు విచారణ అధికారితో విచారణ జరిపి వారికి రావలసిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను మంజూరు చేయవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వేలో సర్వేయర్లు, వీఆర్వోలు పని చేస్తున్నారని, వీరికి బయోమెట్రిక్‌లో వెసులుబాటు కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న వివిధ సర్వేల నుంచి వీఆర్వోలను మినహాయిస్తూ సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు. జిల్లాలోని వివిధ కారణాలతో సస్పెండయిన వీఆర్వోలకు పెండింగ్ ఎంక్వైరీలో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. ఈ అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వైబి రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసి ఆదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవికుమార్, జిల్లా ట్రెజరర్ కే జానయ్య, ఉపాధ్యక్షులు వెంకట రామయ్య, కనిగిరి డివిజన్ సెక్రెటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక అభిమానం

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం డివిజన్‌పై సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక అభిమానం ఉందని, అందుకు ఉదాహరణ.. మార్కాపురంను జిల్లా చేయడమేనని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ అన్నారు. మార్కా పురం మున్సిపాలిటీలోని 21వ వార్డులో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా సభ శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇమ్మడి కాశీనాథ్

ఉపాధి హామీ

పేరు మార్పుపై సర్వత్రా నిరసన

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ ఉపాధిని హరించే 'జీ-రామ్-జీ అనే నూతన బిల్లును లోక్‌సభలో ఆమోదింపజేసుకోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. సుదీర్ఘకాలం చేసిన పోరాటాల ఫలితంగా ప్రజలు సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెడుతూ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్రోహం చేస్తుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రతిపక్షాలు, ప్రజాస్వామ్యవాదులు ఈ చట్టం రాకను అడ్డుకున్నప్పటికీ ఒక్క రోజులోనే ఉభయ సభల్లోనూ నూతన చట్టాన్ని ఆమోదింప జేసుకోవడం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా మిగిలింది. పేదలు పని అడిగితే పని ఇవ్వాల్సిందే అనే బాధ్యతను ప్రభుత్వంపై మోపిన ఉపాధి హామీ చట్టమని, అలాంటి హక్కు ఆధారిత చట్టాన్ని రద్దు చేసి ఉపాధి అనే దాన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే భిక్షగా మార్చడం తీవ్ర ఆక్షేపణీయం. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించడం జరిగింది. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇవ్వకుండా, సెలక్ట్ కమిటీకి పంపాలన్న డిమాండ్ తిరస్కరించడం ద్వారా నియంతృత్వ పద్ధతిలో నూతన చట్టాన్ని ఆమోదింపజేసుకోవడం దుర్మార్గం. పేదల ఉపాధి హామీకి మతతత్వ రంగును పులిమేలా జి రామ్ జి వచ్చే విధంగా బిల్లును తీసుకురావడం శోచనీయం. పేదల ఉపాధి హామీకి తూట్లు పొడుస్తూ తెచ్చిన నూతన చట్టం రద్దు కోసం పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిఐటియు మహాసభల జయప్రదానికి ప్రచారం

సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబరు 30 నుంచి 2026 డిసెంబర్ 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ రెండు జిల్లాల్లోను కార్మికులు వాడవాడలా సిఐటియు జెండా ఆవిష్కరణ చేసే కార్యక్రమం అన్ని చోట్లా ఉత్సాహంగా సాగింది.

లేబర్ కోడ్లు అమలు చేసి కార్మికులను యాజమాన్యాలకు, ప్రభుత్వాలకు కట్టు బానిసలుగా మార్చాలని కేంద్రం ఆలోచన చేస్తే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది. ఇలాంటి పరిస్థితిలో కార్మికవర్గ పోరాటాల ద్వారానే కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం సాధ్యపడుతుందని కార్మిక నేతలు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు జరిగిన అనేక సభల్లో కూటమి నేతలు కార్మిక పోరాటాల్లో పాల్గొని కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చారు. కాని బిజెపితో కలిసి కార్మికవర్గంపై దాడులు చేస్తూ పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసే చర్యలకు పూనుకుంటున్నారు. రాష్ట్రంలో స్కీం వర్కర్లు అయిన అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు, పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, రోజువారీ వేతన ఉద్యోగులు సంవత్సరాలు తరబడి ఏలాంటి అదనపు బెనిఫిట్స్ లేక తక్కువ జీతాలు పనిచేస్తున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కూడా అందని పరిస్థితి ఉంది. ఈ కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు నిరంతరం పోరాడుతున్న నేపథ్యంలో జనవరి 4న జరిగే విశాఖపట్నం బహిరంగ సభలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సి ఉంది.



మనుగడ లేని ఖాతాల్లో రూ.33 కోట్లు

మనుగడలో లేని బ్యాంక్ ఖాతాలలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో ఉన్న నగదు రూ.33 కోట్ల మేర ఉంది. ఇలాంటి నగదును తిరిగి తీసుకోవడానికి ఆర్‌బిఐ ఇటీవల అనుమతులు ఇచ్చింది. బ్యాంకు ఖాతాలను పదేళ్లుగా వినియోగించకుండా నిలిపివేస్తే ఆ ఖాతాలలోని నగదు ఆర్‌బిఐ ఖాతాలోకి వెళ్లిపోతుంది. అలాంటి ఖాతాలలో నిల్వ ఉన్న నగదు జిల్లాలో వ్యక్తిగత ఖాతాలకు చెందిన సొమ్ము రూ.29.87 కోట్లు, వివిధ సంస్థలకు చెందిన నగదు రూ.2.50 కోట్లు, ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన నగదు రూ.1.60 కోట్ల వరకు ఉంది. ఖాతాదారులు వీటిని పొందడానికి కేవైసీతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు ఇస్తే వారి ఖాతాలకు నగదు తిరిగి చేరుతాయి. మీ డబ్బు.. మీ హక్కు పేరుతో వచ్చిన ఈ అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు వినియోగించుకుని నిలిచిపోయిన ఖాతాల నుంచి సొమ్మును తిరిగి పొందవచ్చు.

రహదారి తనిఖీలు అవశ్యం!

రోజువారీ పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్న కూలీలు ఆటోలు, వ్యాన్లలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో అత్యధిక మరణాలు, గాయపడటం సంభవిస్తున్నాయి. రహదారులు సక్రమంగా లేకపోవడం, అతివేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క ఆటోలో 20 మంది వరకు ప్రయాణిస్తున్న ఘటనలు ఉంటున్నాయి. ఆటో మరో వాహనం ఢీ కొంటే ఆటోలో ప్రయాణిస్తున్న వారందరూ గాయపడడం, కొందరు మరణించడం సంభవిస్తుంది. ప్రధానంగా జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో అత్యధికంగా మరణాలు, గాయపడటాలు జరుగుతున్నాయి. ఇలా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు ఆ తరువాత కోలుకుని పనులు చేసుకోవడం సాధ్యపడటం లేదు. ప్రధానంగా జాతీయ రహదారులపై బైక్‌లపై వేగంగా వెళుతున్న యువకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలాంటి వారు కుటుంబాలకు భారంగా జీవచ్ఛవాల్లా బతుకుతున్న పరిస్థితి ఉంది. పోలీస్, రవాణా శాఖల అధికారులు అధిక లోడ్‌తో వెళుతున్న వాహనాలను నిలువరించాల్సి ఉంది. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ఇరుకు రోడ్లు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అధికారులు తరచుగా రహదారి తనీఖీలు చేపట్టాలి.

- ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

బీచ్‌లకు వచ్చే పర్యాటకులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ♦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ప్రజాశక్తి-వేటపాలెం, బాపట్ల జిల్లా

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బాపట్ల జిల్లాలోని బీచ్‌లకు పర్యాటకులు అధికంగా రావడం జరుగుతుందని, జిల్లాలోని బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, బీచ్‌లకు వచ్చే పర్యాటకులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జిల్లాలో నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లాలోని వేటపాలెం మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చీరాల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం మాలకొండయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా జిల్లాలోని సముద్ర తీర ప్రాంతంలో ఉన్న బీచ్‌లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడు రోజుల క్రితం జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో కూడా ప్రత్యేకంగా చర్చించారన్నారు. బీచ్‌లను అనుసంధానం చేస్తూ నేషనల్ హైవే రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని బీచ్‌లను పరిశుభ్రంగా చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లాలో పొట్టి సుబ్బయ్య పాలెం నుంచి నిజాంపట్నం వరకు ఉన్న బీచ్‌లను అభివృద్ధి చేయడంతో పాటుగా పరిశుభ్రంగా ఉంచేందుకు ఇకపై ప్రతి శుక్రవారం, సోమవారం రోజుల్లో బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. మన బీచ్‌లు, మన కుటుంబం, మన గ్రామాలు అనే విధంగా శుభ్రం చేస్తారని తెలిపారు. మన ప్రాంతంలో ఉన్న గుడిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా జిల్లాలో ఉన్న బీచ్‌లను పరిశుభ్రంగా ఉండేటట్టు చూడవలసిన బాధ్యత అధికారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలపై ఉందన్నారు. ప్రతి బీచ్ సమీపంలో ఉన్న గ్రామాల్లోని ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు మహిళలకు, పురుషులకు వేరువేరుగా సామూహిక మరుగుదొడ్లను నిర్మిస్తారని తెలిపారు. బీచ్‌లు ఉన్న ప్రాంతాల్లోనే ప్రతి ఇంటి వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డ్వామా పీడీని ఆదేశించారు. పర్యాటకులు అధిక సంఖ్యలో రావడం వల్ల మన తలసరి ఆదాయం కూడా అధికంగా పెరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాల కొండయ్య మాట్లాడుతూ జిల్లాలో చీరాల బీచ్ అంటేనే ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, సిపిఓ ఏ షాలెంరాజు, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్వచ్ఛాంధ్ర సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్